## బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా దామోదార రాజనర్సింహ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మునిపల్లి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దగోపులారం ఎంపీటీసీ బుర్కల పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ అసాద్‌పటేల్, నేతలు ఉన్నారు.

**మునిపల్లి, డిసెంబర్ 14**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ, మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

**-రామచంద్రాపురం,డిసెంబర్ 14**

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు గురుకుల విద్యార్థులు



జోనల్‌స్థాయిలో మొదటి బహుమతి సాధించిన హత్నూర విద్యార్థులు

హత్నూర, డిసెంబర్ 14 : మండలకేంద్రమైన హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 13తేదీ వరకు వర్దన్నపేట గురుకుల పాఠశాలలో జరిగిన జోనల్‌స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉజ్వల్, జయంత్, విశాల్ పనికిరాని ప్లాస్టిక్ ముడిసరుకుతో పెట్రోల్ తయారీ విధానంపై ప్రదర్శించగా, మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. దీంతో రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్‌ఫెయిర్ కు ఎంపికకావడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

### రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు గురుకుల విద్యార్థులు

జిన్నారం, డిసెంబర్ 14 : రాష్ట్రస్థాయిలో గద్వాలలో నేటి నుంచి 18వ తేదీ వరకు జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-19 క్రికెట్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు ఆడనున్నది. క్రికెట్ జట్టులో గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గద్వాలకు బయలుదేరే విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, కోచ్ మహేశ్, పీడీ సంతోశ్ అభినందించారు. గురుకులాల సెక్రటరీ నికోలస్, స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

మనూరు, డిసెంబర్ 14 : రైతుబంధు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో సాయికిరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామంలో రైతుల వద్ద నుంచి నూతన పట్టదారు పుస్తకాల జిరాక్స్ తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతనంగా పట్టదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టదారు పాస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్ తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు.

## నర్సరీలను సంరక్షించాలి

కోహీర్, డిసెంబర్ 14 : నర్సరీలను సంరక్షించాలని ఎంపీడీవో సుజాతానాయక్ గురువారం పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని దిగ్వాల్, మద్రి, గురుజువాడ, రాజనెల్లి గ్రామాల్లో హరితహారం నిర్వహణకు ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీవో పరిశీలించారు. మొక్కలకు సకాలంలో నీటిని అందించి సంరక్షించాలని సూచించారు.

## శబరికి తరలిన అయ్యప్పస్వాములు



ఇరుముడితో శబరిమల వెళ్తున్న అయ్యప్పస్వాములు

హత్నూర, డిసెంబర్ 14 : మండల పరిధిలోని దౌల్తాబాద్ నుంచి పలువురు అయ్యప్పస్వాములు ఇరుముడితో శబరిమలకు తరలివెళ్లారు. గురువారం నస్తీపూర్ శివారులోని రామాలయంలో ఇరుముడి కట్టుకున్న అయ్యప్పస్వాములు ప్రత్యేక వాహనంలో శబరిమల దర్శనానికి తరలివెళ్లారు.

## గ్రామాలకు బస్సు సర్వీసులు పెంచాలి

సదాశివపేట, డిసెంబర్ 14 : మండల పరిధిలోని నిజాంపూర్, కొల్కూర్, పొట్టిపల్లి రూట్లలో బస్సు సర్వీసులను పెంచాలని నిజాంపూర్ ఎంపీటీసీ మాధవరెడ్డి ఆర్టీసీ అధికారులను కోరారు. గురువారం స్థానిక మండల సమాఖ్య భవనంలో ఎంపీపీ తొంట యాదమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్సులు ఆపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని మహిళాఅధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన ఆర్టీసీ అధికారి ప్రకాశ్ సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, అలాగే గ్రామాలకు బస్సు సర్వీసుల గురించి పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్యలను పరిష్కరించాలని ఆరూర్ ఎంపీటీసీ అల్లం లలిత, మద్దికుంట ఎంపీటీసీ మమత, ఆత్మకూర్ సర్పంచ్ గంగయ్య అధికారులను కోరారు. గ్రామాల్లో ఆస్తిమార్పిడి జరగడంలేదని, మృతిచెందిన వారి పేరుమీద పన్ను చెల్లించాల్సి వస్తున్నదని కొల్కూర్ సర్పంచ్ భూపాల్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన అధికారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పూజ, సర్పంచ్‌లు అశోక్, శ్రీహ రి, నగేశ్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్య లు చేపట్టిన ఎస్పీ చెన్నూరి రూపేశ్‌కు గురువారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా టీఎన్జీఎస్ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డైరీ ముద్రణలో ఎస్పీ సందేశాన్ని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో జిల్లా కర్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి తదితరులు ఉన్నారు.

**-సంగారెడ్డి, డిసెంబర్14**

## సమస్యల పరిష్కారానికే బస్తీదర్శన్



రోడ్డుపై వేసిన మట్టికుప్పలను కార్పొరేటర్‌కు చూపిస్తున్న కాలనీవాసులు

రామచంద్రాపురం, డిసెంబర్ 14: ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీ దర్శన్‌ను నిర్వహిస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లోని వాసవీనగర్‌కాలనీలో కార్పొరేటర్ అధికారులతో కలిసి బస్తీదర్శన్ నిర్వహించారు. కాలనీలో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్బల్ దుకాణం కారణంగా డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయని, పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఆమె డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట వాటర్‌వర్క్స్ డీజీఎం శివకృష్ణ, మేనేజర్ జనార్దన్, కాలనీవాసులు మురళి, నర్సింహారెడ్డి, వరుణ్, శోభా, వంశీ, మల్లికార్జున్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 16న పోలీసు, శిశుసంక్షేమ అధికారులకు శిక్షణ

సంగారెడ్డి, డిసెంబర్ 14 : ఈ నెల 16న పోలీసు అధికారులు, జువైనల్/శిశుసంక్షేమశాఖ అధికారులు, స్టేట్ హోల్డర్లందరికీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంతరావు ఒకప్రకటనలో తెలిపారు. 16న ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టులోని కాన్ఫరెన్స్ హాల్‌లో న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ అధ్యక్షతన నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

## ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలి

### ఆల్ ఇండియా ఆరెకటికల సంరక్షణ సంఘం అధ్యక్షుడు ప్రేమ్ లాల్ జీ




సమావేశంలో ఆల్ ఇండియా ఆరెకటికల సంరక్షణ సంఘం అధ్యక్షుడు ప్రేమ్ లాల్ జీ

జహీరాబాద్, డిసెంబర్ 14: ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆల్ ఇండియా ఆరెకటికల సంరక్షణ సంఘం అధ్యక్షుడు ప్రేమ్ లాల్‌జీ డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆరెకటిక సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో 19 రాష్ట్రంలో ఆరెకటికలను ఎస్సీ జాబితాలో ఉన్నారని, దక్షణది రాష్ట్రాలో బీసీ(డీ) గ్రూపులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ జాబితాలో చేర్చకపోయినా బీసీ(ఏ) జాబితాలోకి మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పుష్పరాజ్, నాయకులు నర్సింగ్‌రావు, బాబురావు, కత్తిరాందాస్, మొగులయ్య, మారుతిరావు, రాజు, తదితరులు ఉన్నారు.

## కేసుల ఛేదనకు యాక్షన్ ప్లాన్ ఉండాలి

సంగారెడ్డి, డిసెంబర్14 :ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిటేషన్ చేస్తూ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ఎస్పీ రూపేశ్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పటాన్‌చెరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పటాన్‌చెరు ఇన్‌చార్జి డీఎస్పీ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.


**बैंक ऑफ महाराष्ट्र / బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** भारत सरकार का उद्यम — एक परिवार एक बैंक

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ యాక్ట్, 2002 [ SARFAESI ACT ] క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (సెక్యూర్డ్ క్రెడిటార్)** యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నవి మొత్తం + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుట కొరకు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **17-01-2024న** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత/ హామీదారు(లు) నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి, రిజర్వు ధర మరియు బయానా దిగువ విధంగా ఉన్నాయి.

| క్ర.సం. | రుణగ్రహీత మరియు హామీదారు పేరు | బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | **1) M/s SVSVS ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** నమోదిత కార్యాలయం, ప్లాట్ నం. 31, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, ఫేజ్-I, కళ్యాణ్ నగర్, హైదరాబాద్-500038. **2) శ్రీ V. రామమోహన్ రావు, మేనేజింగ్ డైరెక్టర్,** ఫ్లాట్ నం. 201, ISOLA రెసిడెన్సీ, కళ్యాణ్ నగర్, ఫేజ్-I, హైదరాబాద్-500038. **3) శ్రీమతి V.శైలజ,** ఫ్లాట్ నం. 302, ప్రశాంత్ టవర్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా వెనుక, శ్రీనివాస నగర్ వెస్ట్, SR నగర్, హైదరాబాద్. **4) శ్రీ A.అంబారావు,** 8-2-674/B/3/1, పెంట్‌హౌస్, రోడ్ నం.12, హోండా షోరూమ్ ఎదుట, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **5) శ్రీ N.N.B.V. వెంకటేశ్వర రావు,** నివాసం: 502, మూర్తి మ్యాన్షన్, కళ్యాణ్ నగర్, ఫేజ్-I, సెంట్రల్ బ్యాంక్ దగ్గర, హైదరాబాద్-500038. **6) శ్రీమతి N. సావిత్రి,** 502, మూర్తి మ్యాన్షన్, కళ్యాణ్ నగర్, ఫేజ్-I, సెంట్రల్ బ్యాంక్ దగ్గర, హైదరాబాద్-500038. **7) శ్రీ V.V. రఘుపతిరావు,** డి.నం. 24-317/4, ఎంప్లాయీస్ కాలనీ, నూజివీడు, కృష్ణాజిల్లా-521201. **8) శ్రీ మందా సత్యనారాయణ,** డి.నం. 17-9-1, శ్రీనివాస పౌల్ట్రీ ఫార్మ్, గౌరీకోనేరు కాలనీ దగ్గర, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంప్ర-533437. **9) శ్రీమతి V.స్వర్ణ,** డి.నం. 20-250/1, ఎంప్లాయీస్ కాలనీ, నూజివీడు, కృష్ణా జిల్లా - 521201. **10) శ్రీమతి మందా వెంకటమహాలక్ష్మి,** డి.నం. 17-9-1, శ్రీనివాస పౌల్ట్రీ ఫార్మ్, గౌరీకోనేరు కాలనీ దగ్గర, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర-533437. | **రూ. 22,47,06,224/-** **(ఇరవై రెండు కోట్ల నలభై ఏడు లక్షల ఆరు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు |
| | **స్థిరాస్తి వివరణ:** మెదక్ జిల్లా, సంగారెడ్డి సబ్ జిల్లా, ఇస్నాపూర్, పాశమైలారం వద్దగల మొత్తం భూమి విస్తీర్ణం ఎ.5.33 గుంటలు భూమి మొత్తం. S.నం.100, విస్తీర్ణం 0.31 గుంటలు: **ఉత్తరం:** M.సత్తయ్య భూమి, **తూర్పు:** మల్లారెడ్డి భూమి, **దక్షిణం:** P.రంగారెడ్డి భూమి, **పడమర:** K.వెంకటేశ భూమి, S.నం. 101/A3 విస్తీర్ణం 1 ఎకరం 29 గుంటలు: **ఉత్తరం:** P.నరసింహారెడ్డి భూమి, **తూర్పు:** రంగారెడ్డి భూమి, **దక్షిణం:** ఇతరుల భూమి, **పడమర:** నరసింహారెడ్డి భూమి. S.నం. 100/A1 విస్తీర్ణం 0.32 గుంటలు: **ఉత్తరం:** నర్సోనోళ్ళ మల్లయ్య భూమి, **తూర్పు:** P.నరసింహారెడ్డి & కుమ్మరి లక్ష్మయ్య భూమి, **దక్షిణం:** అంజిరెడ్డి భూమి, **పడమర:** S.నం. 101/A2 విస్తీర్ణం 0.26 గుంటలు: ఉత్తరం: జెగ్గారెడ్డి భూమి, **తూర్పు:** మంగలి యాదమ్మ భూమి, **దక్షిణం:** పొరుగువారి భూమి, **పడమర:** B.వెంకట్‌రెడ్డి భూమి. S.నం. 100/B విస్తీర్ణం 0.38 గుంటలు: **ఉత్తరం:** మన్నె నాగమ్మ భూమి, **తూర్పు:** రంగారెడ్డి భూమి, **దక్షిణం:** మంగలి లక్ష్మయ్య భూమి, **పడమర:** చెన్నారెడ్డి భూమి, S.నం. 100/B2 విస్తీర్ణం 0.37 గుంటలు: **ఉత్తరం:** కుమ్మరి మల్లయ్య భూమి, **తూర్పు:** P.నరసింహారెడ్డి భూమి, **దక్షిణం:** మంగలి యాదమ్మ భూమి, **పడమర:** P.జగ్గారెడ్డి భూమి. | |
| | **రిజర్వు ధర: రూ. 6,55,31,250/-** | **బయానా (EMD): రూ. 65,53,125/-** |

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **http://www.bankofmaharashtra.in**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు.

**ప్రదేశం: హైదరాబాద్, తేది: 14-12-2023** — **సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**